2024 పాఠకులకు, ప్రకటన కర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2024

పక్షుల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్


విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్

దొరవారిసత్రం : నేలపట్టు పక్షుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆ సమయంలో చెరువు కట్టపై ఉన్న ఓ వ్యూపాయింట్ వద్ద గూడూరు పట్టణానికి చెందిన పాఠశాల విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందుతోందా అని తెలుసుకున్నారు. ఆయన వెంట సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎఫ్ఆర్‌వో భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ తిరుమలరావు ఉన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో బంగారు పతకాలు


బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులు

చిల్లకూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయిలో ఆదివారం నిర్వహించిన చిత్ర లేఖనం పోటీల్లో వరగలికి చెందిన పది మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. వరగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మరుద్వతి మాట్లాడుతూ పాఠశాలలో చదివే 20 మంది విద్యార్థులు ఇటీవల మండల స్థాయిలో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. నెల్లూరులో అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ జాతీయ స్థాయి పిల్లల చిత్రలేఖనం పోటీల్లో వరగలికి చెందిన విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

వైఎస్సార్ సీపీ మండలాల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించింది. వారిని పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

సూళ్లూరుపేట పట్టణం..

సూళ్లూరుపేట : వైఎస్సార్‌సీపీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడిగా కళత్తూరు శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బండారు శబరీష్‌గుప్త, సన్నారెడ్డి కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా కాడం భగవాన్‌రావు, వంకా చంద్రయ్య, పాల మురళి, కోశాధికారిగా కొండూరు వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా పర్వతరెడ్డి రవీంద్రరెడ్డి, నల్లబోతుల జయరామ్, కట్టా మురళీకృష్ణ, గోచి శేఖర్, వేనాటి శివకుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వాయలూరు విఘ్నేష్, జీ మహేష్‌కుమార్, కారణి మురళి, మోడి రామదాసు, పుట్టి దయాకర్, ఎంఏ మాలిక్, ఎన్‌వీ రమణయ్య, ఎస్‌కే అబూబకర్, సత్రంపల్లి హరికృష్ణ, బీ శివపవన్ ప్రసాద్, ఏకసిరి నరేష్, తిన్నలూరు సుబ్బరాఘవులు, నిడిగంటి రాజు, పీవీ కిషోర్, పెద్దపాపు శివరామకృష్ణ నియమితులయ్యారు.

సూళ్లూరుపేట రూరల్..

సూళ్లూరుపేట రూరల్ : వైఎస్సార్ సీపీ సూళ్లూరుపేట రూరల్ అధ్యక్షుడిగా అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతగింజల వెంకటేశ్వర్లు, ఎర్రం మంజునాయుడు, జనరల్ సెక్రటరీలుగా వాకాటి బాబురెడ్డి, ఉగ్గుముడి మణి, డి.ధనుంజయులు, ట్రెజరర్‌గా వి.చంద్రశేఖర్‌రెడ్డి, సెక్రటరీలుగా టి.రంజిత, టి.మునికృష్ణ, టి.చిరంజీవిరెడ్డి, వై.మురళీ, వి.నాగయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్.రమణయ్య, ఏ.ప్రభాకర్, కె.సుధాకర్‌రెడ్డి, కె.మధు, జె.కమలాకర్, ఎం.లక్ష్మయ్య, ఎం.గోవిందరాజులు, వై.అంకయ్య, కె.ఈశ్వరయ్య, ఎస్.గంగాధర్, ఎం.దేవేంద్రరెడ్డి, షేక్ ఇస్మాయిల్,ఎస్.హనుమంతరావు, ఎస్.హేమశేఖర్,టి.రాము నియమితులయ్యారు.

పెళ్లకూరు మండలం

పెళ్లకూరు : మండల అధ్యక్షుడిగా ఒబ్బు వెంకటరత్నం, ఉపాధ్యక్షులుగా జీ మాతయ్య, వి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.చెంగయ్య, ఎం.సురేష, ఎం.ప్రభాకర్, కోశాధికారిగా పి.హరిబాబురెడ్డి, కార్యదర్శులుగా సీహెచ్ వంశీ, కే చక్రపాణి, బాలు, గోపాల్, ప్రకాష్ కార్యనిర్వహణ సభ్యులుగా కే ప్రసాద్, ఓ ఆనంద్, ఎం.రాఘవయ్య, కే సోమశేఖర్, పీ చంద్రయ్య, ఏ గోపాల్, గురవయ్య, సుధాకర్, శ్రీనివాసులు, వెంకమరాజు, పరంధామయ్య, రమణయ్య, కే కృష్ణయ్య, సీహెచ్ కృష్ణయ్య, పోలయ్య నియమితులయ్యారు. నూతన కమిటీని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా అభినందించారు.

డీవీ సత్రం మండలం..

దొరవారిసత్రం : వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడిగా ఈశ్వరవాక శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులుగా దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ఇట్టిగుట్ట పురుషోత్తం, జనరల్ సెక్రటరీగా కామిరెడ్డి సుబ్బారెడ్డి, మునుకూరు రాజారామ్‌రెడ్డి, గడ్డం ప్రభాకర్‌రెడ్డి, షేక్ సుభాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పొట్ట మస్తానయ్య, కర్లపూడి రాధాకృష్ణయ్య, రాయి వెంకటకృష్ణయ్య, జాలా శిరీష, దోనేటి చంద్రయ్య నాయుడును నియమించారు.

తడ మండలం

తడ: వైఎస్సార్ సీపీ మండల నూతన కమిటీని పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ప్రకటించింది. కమిటీ అధ్యక్షుడిగా కే ఆర్ముగం, ఉపాధ్యక్షులుగా కే నందారెడ్డి, ఎం రమేష్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎస్ దేశింగ్, మన్నా నరేష్‌రెడ్డి, టీ రమణయ్య, కోశాధికారిగా ఎస్ రవి, పూడి సుధాకర్. ఆర్ మణికంఠ, ఈగా యువరాజ్, బొమ్మన వరప్రసాద్, తిరుమూరు విజయ్‌రెడ్డి నియమితులయ్యారు. 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

ఓజిలి మండలం..

ఓజిలి: వైఎస్సార్‌సీపీ ఓజిలి మండల కమిటీని ఆదివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా పాదర్తి హరనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బొందల చిన్న ముమ్మయ్య, బెల్లం సుబ్బానాయుడు, ప్రధాన కార్యదర్శిగా కాకాణి రవి, ఏకసిరి గోపాలయ్య, యల్లంరాజు రాంప్రసాద్‌రాజు, కోశాధికారిగా పరంగి ప్రసాద్, కార్యదర్శులుగా ఈశ్వర్‌రాజు రామచంద్రరాజు, వేమూరు ప్రసాద్‌రెడ్డి, ఎ.మునిరాజా రెడ్డి, బల్లి సుధాకర్, వేమనబోయిన క్రిష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా షేక్ ఖాదర్‌బాషాను నియమించారు.

గూడూరు మండలం..

గూడూరు రూరల్: గూడూరు పట్టణ అధ్యక్షుడిగా బొమ్మిడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మనుబోలు సతీష్‌రెడ్డి, బట్టా గోపీ యాదవ్, రూరల్ కన్వీనర్‌గా మల్లు విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మెడనూలు శ్రీనివాసులురెడ్డి, అట్ల శ్రీనివాసులురెడ్డి, చిల్లకూరు మండల కన్వీనర్‌గా యద్దల మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం, దారా మణి, కోట మండల అధ్యక్షుడిగా సంపత్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నందవాల రవి, కట్టా శంకర్‌రెడ్డి, చిట్టమూరు మండల కన్వీనర్‌గా సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎ.మధు, కస్తూరిరెడ్డిని నియమించారు.వీరితోపాటు ఆయా మండల కమిటీలకు జనరల్ సెక్రటరీలు, కోశాధికారి, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లను నియమించారు.

యువకుడికి తీవ్ర గాయాలు



తడ: జాతీయ రహదారిపై గద్ద గుంట గ్రామం వద్ద ఆదివారం కారు ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గద్దగుంట బీసీ కాలనీకి చెందిన జువ్వలపాటి నవీన్ ఆదివారం గ్రామ సమీపంలోని పొలాల్లో క్రికెట్ ఆడేందుకు నడుచుకుంటూ వెళుతున్నాడు. నెల్లూరు నుంచి చెన్నై వెళుతున్న కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన యువకుడిని గ్రామస్తులు సూళ్లూరుపేటకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు చెన్నై తీసుకెళ్లారు. కారును డ్రైవర్ అక్కడే వదిలి పారిపోయాడు.



ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి


ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్: 2024లో కష్టాలు తొలగిపోయి ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆకాంక్షించారు. ఆయన ఆదివారం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపారు. ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు.

జాతీయ క్రీడల్లో ఎన్‌బీకేఆర్ విద్యార్థి ప్రతిభ


సిల్వర్ మెడల్ సాధించిన వలిపి హిమతేజ

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థి వలిపి హిమతేజ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటాడు. మహారాష్ట్రలోని బల్లాపూర్‌లో జరిగిన 67వ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొని సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థిని ఆదివారం కళాశాల కోఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు అభినందించారు.

కండలేరులో 13.008 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 13.008 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటరీ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు.

విజయాలను ఆకాంక్షిద్దాం... అభివృద్ధిని సాధిద్దాం

Special Feature in New Year - 2024

క్రికెట్ విజేత గూడూరు ఎస్కేఆర్ కళాశాల జట్టు

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులపాటు జరిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర కళాశాలల గూడూరు జోన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా గూడూరు ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నిలిచినట్లు పీడీ పి.నారాయణరాజు తెలిపారు. ఆదివారం ఉదయం జరిగిన మొదటి సెమీ ఫైనల్‌లో ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఎస్కేఆర్ జట్టు 149 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన సూళ్లూరుపేట డిగ్రీ కళాశాల జట్టును 103 పరుగులకే ఆలౌట్ చేసింది. మరో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో వైష్ణవి డిగ్రీ కళాశాల వెంకటగిరి, శ్రీనివాస డిగ్రీ కళాశాల గూడూరు జట్లు పాల్గొన్నాయి. మొదటి బ్యాటింగ్ చేసిన వైష్ణవి కళాశాల జట్టు 130 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టును 80 పరుగులకే ఆలౌట్ చేసి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గూడూరు, వైష్ణవి డిగ్రీ కళాశాల వెంకటగిరి జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేపట్టిన వైష్ణవి డిగ్రీ కళాశాల జట్టు 7 వికెట్లు నష్టపోయి 96 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గూడూరు ఎస్కేఆర్ డిగ్రీ కళాశాల జట్టు 96 పరుగుల విజయ లక్ష్యాన్ని జట్టు కెప్టెన్ వాసుదేవ శర్మ, టీమ్ సభ్యుల అద్భుత ప్రతిభ చూపి అవలీలగా చేధించి గూడూరు జోన్ విజేతగా నిలిచింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసులు, విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిశీలకులు ఎ.ప్రవీణ్‌కుమార్, కళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ కె.పి.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక పద్ధతులతో కంటి వైద్య పరీక్షలు

చిల్లకూరు : గూడూరు పట్టణం ఐసీఎస్ రోడ్డులో ఉన్న ప్రవీణ్ ఐ కేర్ ఆసుపత్రిలో అత్యాధునిక పద్ధతిలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్నట్టు డాక్టర్ సత్యశ్రీ తెలిపారు. సత్యశ్రీ ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కంటి రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కంటి వైద్య శిబిరాల్లో పాల్గొని చికిత్స చేస్తున్నట్టు పేర్కొన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేస్తున్నామని వివరించారు. పేదలు ఆధార్, రేషన్‌కార్డు, ఫొటో తీసుకుని రూ.10 వేల వరకు ఖర్చు అయ్యే ఆపరేషన్లను ఉచితంగా చేస్తామన్నారు. కంటి శుక్లం ఆపరేషన్లు సుమారు 5 వేల వరకు విజయవంతంగా చేసినట్టు పేర్కొన్నారు. నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నామని, వ్యక్తి మృతి చెందిన కొద్ది గంటలలోనే వారి నేత్రాలు సేకరిస్తే మరొకరికి చూపు తెప్పించవచ్చన్నారు. ప్రజలు నేత్రాలను దానం చేయాలని సూచించారు.

నాగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి


పార్వతి దేవి అమ్మవారికి అలంకరించిన బంగారు చీర

సూళ్లూరుపేట రూరల్ : పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న నాగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యంరెడ్డి విశేష కృషి చేస్తున్నారు. తన సొంత నిధులతోపాటు దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి చేస్తున్నారు. పార్వతి దేవికి సుమారు రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేసి బంగారు చీర తయారు చేయించారు. దుకాణాల సముదాయం శిథిలావస్థకు చేరడంతో దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి సుమారు రూ.20 లక్షలతో నూతన భవనాల నిర్మాణం చేపట్టారు. సుమారు రూ.15 లక్షల నిధులతో ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేయించారు. కల్యాణ మండపాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు.

నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం


ఈవోకు చెక్కు అందజేస్తున్న మోదేపల్లి కృష్ణప్రసాద్, రాధ దంపతులు, నగదు అందజేస్తున్న రామస్వామిరెడ్డి

రాపూరు : పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి ఆదివారం ఇద్దరు దాతలు రూ.లక్ష చొప్పున రూ.రెండు లక్షలు విరాళం ఇచ్చినట్టు ఈవో జనార్ధన్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం చిట్టేపల్లికి చెందిన మోదేపల్లి కృష్ణప్రసాద్, రాధ దంపతుల కుమారుడు జయసింహా, కుమార్తె దివ్యశ్రీ రూ.1,00,116, పల్నాడు జిల్లా అమరావతి మండలం మునగోడు గ్రామానికి చెందిన ముక్కమళ్ల రామస్వామిరెడ్డి రూ.1,00,116 ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఆలయ ప్రధానార్చకులు సీతారామయ్యస్వామి, జేఈ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి

సూళ్లూరుపేట : కాళంగినదీ తీరాన వెలసిన చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో ఆదివారం 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆవిష్కరించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి తిరునాళ్లకు సంబంధించి ఫొటోలతో క్యాలెండర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం అమ్మవారికి స్వర్ణ కిరీటం, స్వర్ణాభరణాలతో అలంకరించనున్నట్టు తెలిపారు. ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈవో శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్‌కుమార్, మన్నెముద్దు పద్మజ, బండి సునీత, కర్లపూడి సురేష్‌బాబు, ఓలేటి బాలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్ గుడ్ హాస్పిటల్స్

Special Feature in New Year - 2024

రోగులకు మెరుగైన వైద్య సేవలు





వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లొక్కు హరిప్రకాష్, డాక్టర్ నవ్యత

సూళ్లూరుపేట రూరల్ : పేద ప్రజలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తూ హన్విత స్పెషాలిటీ హాస్పిటల్‌లో అధునాతన వసతులతో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎముకలు, కీళ్ల, వెన్నెముక, నరముల వ్యాధి నిపుణులు లొక్కు హరిప్రకాష్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం హాస్పిటల్‌లో అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవలను వివరించారు. సూళ్లూరుపేటలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం దగ్గర నిర్మించిన హన్విత స్పెషాలిటి హాస్పిటల్‌లో 24 గంటలు అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు. విరిగిన ఎముకలు, కాళ్లకు చికిత్స, కీళ్ల నొప్పులు, మెడ నొప్పి, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులు, తుంటి తదితర వ్యాధులకు వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్‌లో హోమియో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవ్యత ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వివిధ రకాల వైద్య సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా వైద్యశాలలో ఎక్స్‌రే, ఈసీజీ, ల్యాబ్, ఫిజియోథెరపి. ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉన్నాయన్నారు.

2024 పాఠకులకు, ప్రకటన కర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2024

దుప్పట్ల పంపిణీ

దొరవారిసత్రం : పోలిరెడ్డిపాళెం గ్రామ పరిధిలోని ఎస్టీ కాలనీకి చెందిన 150 మందికి ఆదివారం శ్రీకృష్ణా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అదే గ్రామానికి చెందిన ఒట్టికాయల సుబ్బయ్య జ్ఞాపకార్థం ఆయన తనయుడు వీరస్వామి దుప్పట్లు అందజేసినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. సభ్యులు నాగరాజు, నందయ్య, సుబ్రమణ్యం, దేవరాజులు పాల్గొన్నారు.



అథ్లెటిక్ పోటీల్లో ఎన్ఎస్ఎఫ్ క్రీడాకారుల ప్రతిభ

నాయుడుపేట టౌన్ : చెన్నైలో ఆదివారం జరిగిన అథ్లెటిక్ పోటీల్లో నాయుడుపేట ఎన్ఎస్ఎఫ్ క్రీడా కారులు ప్రతిభ చూపినట్లు ఎన్ఎస్ఎఫ్ ఫౌండర్ మోమిడి లక్ష్మయ్య తెలిపారు. అండర్ 10 బాలికల విభాగంలో మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో నాయుడుపేటకు చెందిన ఎం మయూరి ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పతకం, రూ.2 వేల నగదు, ట్రోఫీని అందుకున్నట్లు వెల్లడించారు. బాలుర విభాగంలో ఎం.మహీధర్ 4వ స్థానం, అలాగే సీనియర్ విభాగంలో సైతం 5 కిలోమీటర్ల పరుగు పందెంలో 4వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. నాయుడుపేటకు చెందిన ఇద్దరికి నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను తమిళనాడు పరిశ్రమ శాఖ మంత్రి తిరుతంగం తెన్నరసు చేతుల మీదుగా అందించినట్లు తెలిపారు.

పారిశుద్ధ్యానికి సహకరించాలి

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలని కమిషనర్ శ్రీనివాసరావు కోరారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ క్రమంలో చెత్త సేకరణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. హోటళ్ల యజయానులు, అపార్ట్‌మెంట్ వాసులు, దుకాణదారులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల వారు చెత్తను రోడ్లపై వేయరాదని కోరారు. మున్సిపాలిటీ వారు తత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న వాహనదారులకు చెత్తను అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆదరించండి.. సేవకుడిగా పనిచేస్తా


సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే సేవకుడిగా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం 15వ వార్డు పోలిశెట్టిగుంట, గొల్లపాళెం ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వెంకటగిరి ప్రజలు గతంలో తమ తల్లిదండ్రులను ఆశీర్వదించినట్లు తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతుశారద, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్లు ఆరిశంకరయ్య, కందాటి కళ్యాణి, వహిద, ఆటంబాకం శ్రీనివాసులు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నేదురుమల్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు

సైదాపురం(వెంకటగిరి) : వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆయన ఆదివారం తిరుపతి జిల్లా, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.









